క్లుప్తంగా

నేదురుమల్లిని కలిసిన 10వ వార్డు యువత



వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బుధవారం 10వ వార్డుకు చెందిన యువత మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కోరారు.

టీడీపీ ప్రచారంలో రేషన్ డీలర్



ప్రచారంలో పాల్గొన్న డీలర్ వెంకటాద్రి

బాలాయపల్లి (సైదాపురం) : మండలంలోని కాట్రగుంట రేషన్‌షాపు డీలర్ వెంకటాద్రి బుధవారం టీడీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రేషన్ షాపు డీలర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో ఒక పార్టీకి అనుకూలంగా ప్రచారం చేయరాదు. కాట్రగుంట డీలర్ ప్రచారం చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నాలు

చిల్లకూరు : గూడూరు నియోజకవర్గంలోని 50 మంది ముస్లిం చిన్నారులకు బుధవారం చింతవరంలో ఉచితంగా ఖత్నాలు చేశారు. నియోజకవర్గ మసీదు ముతవల్లిల అసోసియేషన్ అధ్యక్షుడు మొబీన్‌బాషా మాట్లాడుతూ ఖురాన్ ప్రకారం ప్రతి ముస్లిం బాలుడు సున్తీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పేదలు చేసుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నదని, కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు ఏడాదికి ఒక సారి ఉచితంగా ఖత్నా చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలోనే చిల్లకూరు, గూడూరు, కోట, వాకాడు చిట్టమూరు మండలాలకు చెందిన 50 మందికి ఖత్నా చేయించినట్లు పేర్కొన్నారు. సభ్యులు ఎండీ రహీం, ఎండీ జిలానీ బాషా, మోమిడి జిలానీ బాషా, పీ మహబూబ్ బాషా, అమీర్‌బాషా, మౌలాబాయ్, ఇస్మాయిల్, షబ్బీర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై దృష్టి పెట్టండి

బాలాయపల్లి(సైదాపురం) : వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే సరిచేయాలన్నారు. అవసరమైతే కొత్త బోర్లు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, వైస్ ఎంపీపీ వాన పార్వతి, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

వడ దెబ్బతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

వాకాడు: వాకాడు దళితవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మామిడిపూడి వెంకటేశ్వర్లు (59) వడదెబ్బతో మృతి చెందారు. ఆయన మంగళవారం ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటికి వస్తూ బీసీ కాలనీలో స్పృహతప్పి పడిపోయారు. ఎవ్వరూ గమనించలేదు. అదే సమయంలో గొంతు ఎండిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

జగనన్న మేనిఫెస్టోపైనే ప్రజల విశ్వాసం

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- రాపూరు మండలంలో విస్తృత ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు



ప్రచారంలో మహిళలకు అభివాదం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం కంబాలపల్లి, ఆదురుపల్లి, శానాయిపాళెం, సంక్రాంతిపల్లి, వేపినాపి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనకు ఆయా గ్రామాల్లో స్థానికులు బ్రహ్మ రథం పట్టారు. ఆయన మాట్లాడుతూ జగనన్న చేయగలిగినవే చెబుతారన్న నమ్మకం ప్రజలకు ఉందన్నారు. చంద్రబాబు అధికారం కోసం తప్పుడు హామీలు ఇస్తారని అందరికీ తెలుసన్నారు. అందువల్ల ఆయన ప్రకటించిన మేనిఫెస్టోను నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చి బుట్ట దాఖలు చేశారని గుర్తు చేశారు. చివరకు మేనిఫెస్టో కనిపించకుండా టీడీపీ వెబ్‌సైట్ నుంచి తొలగించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా జగనన్న అనేక మంచి పనులు చేశారని వివరించారు. మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని చెప్పిన నాయకుడు కూడా జగనన్నే అని తెలిపారు. వలంటీర్ల ద్వారా ఇంటికే వస్తున్న పింఛనును చంద్రబాబు అడ్డుకున్నారని, తద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. వారి ఉసురు చంద్రబాబుకు తగులుతుందన్నారు. నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, నువ్వుల మంజుల, రమణారెడ్డి, విజయ్, కోటేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



నేదురుమల్లికి పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

చంద్రబాబుపై బీజేపీకే నమ్మకం లేదు

చంద్రబాబుపై బీజేపీ నేతలకే నమ్మకం లేదన్నారు. ఆయన ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫొటో వద్దని హెచ్చరించడం ఇందుకు నిదర్శనమన్నారు. ఆయన ప్రకటించిన పథకాలు అమలుచేయాలంటే రూ.లక్షల కోట్లు అవసరం అవుతాయని, అన్ని నిధులను ఎక్కడి నుంచి తీసుకువస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలని తెలిపారు. ఆయన అధికారంలోకి వస్తే రాష్ట్రం కరువుకాటకాలతో అల్లాడుతుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న మనస్సున్న మారాజు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, సేవకుడిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్కరూ కీలకంగా పనిచేయాలి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం చాలా తక్కువగా ఉందని, ప్రతి ఒక్కరూ కీలకంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులకు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన విధానంపై దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పది రోజులు కీలకమన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులను కలుపుకుని పోల్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు పొందిన లబ్ధిని వివరించాలని, సీఎం జగనన్న ప్రకటించిన మేనిఫెస్టోపై అవగాహన కల్పించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. పార్టీ గెలుపునకు కృషి చేసిన వారికి భవిష్యత్‌లో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. గత నెల 28న జరిగిన సీఎం సభ, 25న జరిగిన తన నామినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదే స్ఫూర్తితో పనిచేసి పార్టీ విజయం సాధించేలా చూడాలన్నారు.

కార్మికుల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం



మేడే శుభాకాంక్షలు తెలుపుతున్న నేదురుమల్లి

వెంకటగిరి(సైదాపురం): కార్మికుల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నిరంతరం సమాజహితమే ధ్యేయంగా శ్రమించే కార్మికులకు ఎంత చేసినా తక్కువేనని పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్‌జేఆర్ భవనంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ పరిశీలకులు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయం కమిటీ చైర్మన్ దొంతుశారద, దొంతు బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఢిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

నా బిడ్డకు అండగా నిలవండి



ప్రముఖులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : తన బిడ్డ నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేదలకు సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చాడని, ఎన్నికల్లో అండగా నిలిచి గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె బుధవారం వెంకటగిరిలోని 13, 16వ వార్డు ల్లోని ప్రముఖ వైద్యులు, వ్యాపారులు, ప్రముఖ రాజకీయ నేతలతో మాట్లాడారు. గతంలో తన భర్త, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరిలో చేసిన అభివృద్ధిని గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రామ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆమె 16వ వార్డుకు చెందిన ఎల్ కోటేశ్వరరావు అత్తామామలు, పూసాల సుధాకర్‌రావును పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన అల్తూరుపాడుకు చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మునిస్వామి నాయుడు, అలాగే కోనా వెంకటేశ్వర్లు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రముఖ వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సుమన్, బద్రి నవీన్‌కుమార్, కళాధర్, న్యాయవాది జెట్టి జయప్రకాష్, రవికుమార్, బద్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతులకు వైఎస్సార్ సీపీ నేతల నివాళి



సుమతమ్మ భౌతికదేహం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి



బంగారమ్మకు నివాళులర్పిస్తున్న కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణం 22వ వార్డు వెలమపాళెంకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నందయ్య తల్లి సుమతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెలమపాళెం చేరుకున్నారు. సుమతమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, నాయకులు పి రామారావు, సిహెచ్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కలిమిలి పరామర్శ

పట్టణంలోని 2వ వార్డు బీసీకాలనీకి చెందిన నూకల బంగారమ్మ ఎండదెబ్బతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకుడు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి బీసీ కాలనీకి చేరుకున్నారు. ఆమె భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు కౌన్సిలర్ పి.సుబ్బారావు, నాయకులు ఆవుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నేదురుమల్లి ప్రచారం

వెంకటగిరి రూరల్/సైదాపురం: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం సోమసానిగుంట, పాపమాంబపురం, అమ్మపాళెం, జంగాలపల్లి పంచాయతీల్లో ప్రచారం చేయనున్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేదురుమల్లి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గురువారం సైదాపురం మండలంలోని వేమలపాచేడు, అనంతమడుగు, పాలూరు గ్రామాల్లో ప్రచారం చేస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరాజు తెలిపారు.

సైనికుల్లా పనిచేద్దాం

సైదాపురం: అందరమూ కలిసికట్టుగా సైనికుల్లా పనిచేసి వైఎస్సార్ సీపీ జెండాను మరోసారి ఎగురవేద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులురాజు పిలుపునిచ్చారు. వారు బుధవారం సైదాపురంలో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ ఈ 12 రోజులు ఎంతో కీలకమన్నారు. ప్రతి బూత్ కమిటీ సభ్యుడు కష్టపడి పనిచేయాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, వైస్ ఎంపీపీ భాస్కర్, నేతలు మాలకొండారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, యోగిరాజు, శ్రీనివాసులురాజు, కె.మోహన్‌రావు, ఎంపీటీసీలు ఈశ్వరరాజు, వెంకటరమణయ్య, అబ్బిరాజు, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, మధు పాల్గొన్నారు.

గిరిజనుల ఆందోళన

వెంకటగిరి రూరల్: పోరంబోకు భూమిని సాగు చేసుకుంటున్న 8 మంది గిరిజనులను అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకోవడం దారుణమని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేపీ పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలప మల్లికార్జున్ మండిపడ్డారు. వారు బుధవారం గిరిజనులతో కలిసి స్థానిక అటవీశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ డక్కిలి మండలం మోపూరు గ్రామ సర్వే నెంబర్ 1లో 1200 ఎకరాల పోరంబోకు భూమి ఉందన్నారు. అందులో కొంత భూమిని సాగు చేసుకుంటున్న 8 మందిని అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారని వాపోయారు. వారిని విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ జిత్యానాయక్ వారితో చర్చించి శాంతింపజేశారు.

బైబిల్ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

గూడూరు రూరల్: గూడూరులోని పరిశుద్ధ పౌలు పేతురు లూథరన్ సంఘంలో బుధవా రం నుంచి పిల్లలకు బైబిల్‌పై వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించారు. పాస్టర్ రెవరెండ్ డేవిడ్ ప్రశాంత్ రాజ్ మాట్లాడుతూ వేసవిలో పిల్లలు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బైబిల్‌లోని ముఖ్య అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 వ తేదీ వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం



మాట్లాడుతున్న చేవూరు విజయ మోహన్‌రెడ్డి

గూడూరు రూరల్ : అందరమూ సమష్టిగా కృషి చేసి పేదల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుందామని జేసీఎస్ గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు అధ్యక్షతన గూడూరులోని సనత్‌నగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పేదలు బాగుపడాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాలన్నారు. చంద్రబాబు అధికారం కోసం అలవికాని హామీలు ఇచ్చి తర్వాత మోసం చేస్తాడని ప్రజలకు బాగా తెలుసన్నారు. బూత్ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలన్నారు. మన ఓట్లను కాపాడుకోవడంతో పాటు తటస్థులను మనవైపు తిప్పుకునేలా చూడాలన్నారు. అందరినీ కలుపుకుని మెజారిటీపై దృష్టి సారించాలన్నారు. పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు కీలకమన్నారు. పోల్ మేనేజ్‌మెంట్‌ను చక్కగా చేపట్టి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొట్టు ఉదయ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, శ్రీహరి, మాజీ కౌన్సిలర్లు గిరిబాబు, బాలిబోయిన రమేష్, కృష్ణప్రసాద్‌రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీధర్‌రెడ్డి, జహీర్, ఆల్తాఫ్ పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు



ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద బుధవారం మేడేను ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ నాయకులు పుట్టా శంకరయ్య ఎర్ర జెండాను ఎగురవేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. మార్కెట్ సెంటర్‌లో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.వి. రమణయ్య కార్మిక జెండాను ఆవిష్కరించారు. రెండో పట్టణంలోని మాళవ్యానగర్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే జరుపుకున్నారు. సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మునిరాజా, జోగి శివకుమార్, సురేష్, చంద్రయ్య, వెంకట్రావు, కేవీపీఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, వెంకటప్ప, ఆర్.శ్రీనివాసులు, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురంలో బుధవారం కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య ఆధ్వర్యంలో కార్మికులు ఎర్ర జెండాను ఎగురవేసి మేడేను జరుపుకున్నారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జెండాను మండల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చెంగల్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డేగా శ్రీనివాసులు, మల్లారపు కృష్ణయ్య, పెంచలరావు, చినఅంకయ్య, బాలకృష్ణయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి (సైదాపురం) : పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద బుధవారం ప్యానల్ అడ్వకేట్స్ ఆధ్వర్యంలో మేడే జరుపుకున్నారు. కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయవాదులు ఎస్ రాజేష్, రాజారావు, అనుపమ, ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



కుమ్మరపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

కలువాయి: స్థానిక జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నాయకత్వంలో బుధవారం కుమ్మరపల్లి, కలువాయి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సర్పంచ్ దేచూరు పెంచలమ్మ, సీతారామయ్య, ఆర్.ప్రభాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

హామీలు 99 శాతం అమలు చేశాం

గూడూరు రూరల్ : 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగనన్న 99 శాతం అమలుచేశారని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన బుధవారం గూడూరు రెండవ పట్టణంలోని 28వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతలా భావించిన మొదటి నాయకుడు జగనన్న అని పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయడానికి మేరిగ మురళీధర్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఆశీర్వదించాలని కోరారు. అలాగే తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి నాశిన నాగులు, మాజీ కౌన్సిలర్లు బాలిబోయిన రమేష్, తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, కోదండ రామయ్య, ధనశేఖర్, రాఘవరెడ్డి, సుభాన్, ఆల్తాఫ్, వార్డు ఇన్‌చార్జ్‌లు జహీద్, జావీద్, సురేష్, శ్రీనివాసులురాజు, బాబు, రఫీ, విజయ్, దీప్తి, పూర్ణచంద్ర, హర్ష పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న



కోట: గోవిందపల్లిపాళెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వెంకటగిరిరూరల్: ప్రచారం చేస్తున్న నేతలు



డక్కిలి : వెలికల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు

కోట : జగనన్న ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందని మాజీ జెడ్పీటీసీ ఉప్పల ప్రసాద్‌గౌడ్ అన్నారు. ఆయన బుధవారం తీరప్రాంత గ్రామాల్లో ప్రచారం చేశారు. గోవిందపల్లిపాళెంలోని మత్స్యకారులను కలిసి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. మత్స్యకారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు జగనన్న అమలు చేసిన పథకాలను తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసినందువల్లే మా నమ్మకం నువ్వే జగన్ అని అంటున్నారని వివరించారు. గోవిందపల్లిలోను ప్రచారం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేషయ్య, కొత్తపట్నం సర్పంచ్ తిరుపాలయ్య, ప్రభాకర్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో ప్రచారం

కోట: వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం సర్పంచ్ దేవారెడ్డి మాధవి, నాగూర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్, చెందోడులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టో గురించి వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. శేషురెడ్డి, పరంధామరెడ్డి, వజ్జా రామచంద్రారెడ్డి, జయచంద్రారెడ్డి, గోపాలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

వెంకటగిరి రూరల్ : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోరారు. ఆయన బుధవారం వెంకటగిరి రూరల్ మండలంలోని పారవోలు హరిజనవాడ కొత్తూరులో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మంచి పనులను గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, నాయకులు సదానందరెడ్డి, సర్పంచ్ నెల్లూరు అమ్ములు, నాయకులు మాధవరెడ్డి, జేసీ దాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టంకట్టండి

డక్కిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు బుధవారం వెలికల్లు మిట్ట, వెలికల్లు దళితవాడలో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కె.మధురెడ్డి, పి.విష్ణురెడ్డి, నాగభూషణరెడ్డి, ఎం.వెంకటయ్య, జీవన్‌రెడ్డి, శ్రావ్యారెడ్డి, చంద్రయ్య, సీతారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటరెడ్డి, మురళీ, శ్రీధర్, రమణయ్య, మీరయ్య, చలపతి, మహేష్, నరసింహులు, గురవారెడ్డి, పెంచలయ్య, రమేష్‌రెడ్డి, చిరంజీవి, వేణు నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు కిలివేటి ప్రచారం

నాయుడుపేటటౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి బుధవారం తెలిపారు. మండల పరిధిలోని పండ్లూరు గ్రామంలో గురువారం ఉదయం ప్రచారాన్ని ప్రారంభించి కల్లిపేడు, కాపులూరు, కూచివాడ, చిలమాత్తూరు. కూచివాడ పాళెం, వేముగుంట పాళెం,అన్నమేడు, మర్లపల్లి పంచాయతీలలో పర్యటిస్తారని చెప్పారు.

సర్వసభ్య సమావేశం నేడు

పెళ్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావు తెలిపారు. 2023–24లో చేపట్టిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆ శాఖ అధికారులతో చర్చించనున్నట్లు చెప్పారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొనాలని సూచించారు.

ఘనంగా మేడే వేడుకలు



నాయుడుపేటలో మేకానిక్ అసోసియేషన్ నాయకుల మేడే వేడుకలు

నాయుడుపేటటౌన్: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని బుధవారం అన్ని వర్గాల కార్మికులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో ప్రధాన వీధుల్లో ఎరుపు తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల నాయకులు కార్మిక కర్షక జెండాలను ఆవిష్కరించారు. ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, రైల్వేస్టేషన్ సమీపంలో మెకానిక్ యూనియన్ లారీ వర్కర్స్, ముఠా మేస్త్రి యూనియన్ నాయకులు ఆయా కార్యాలయాల వద్ద మేడే వేడుకల్లో పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం

దొరవారిసత్రం: మండలంలోని చందనముడి, మినమనముడి, మీజూరు, కారికాడు, వేలికాడు, తొగరాముడి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచారం నిర్వహించి తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులనాయుడు, నాయకులు వంకా సుధాకర్, రవీంద్రరెడ్డి, బాబునాయుడు, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దుష్ప్రచారానికి నిరసనగా రాజీనామా



రాజీనామాలను చూపుతున్న వలంటీర్లు

ఓజిలి: నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిపై టీడీపీ చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా మండలంలోని రాజుపాళెం సచివాలయానికి చెందిన వలంటీర్లు బుధవారం రాజీనామాలు చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు వలంటీర్ సేవలపై చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా రాజీనామా చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో జగనన్నకు జై కొడుతూ కిలివేటి సంజీవన్నకు మద్దతు ఇస్తూ వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రాజీనామా పత్రాలను మండల కార్యాలయంలో అందించారు.

కేంద్ర బలగాల కవాతు

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు, పాలచ్చూరు, శిరసనంబేడు, జీలపాటూరు గ్రామాల్లో బుధవారం నాయుడుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్‌రావు, ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు ప్రయత్నించే నాయకులపై చర్యలు తీసుకునేలా ఓటర్లు ధైర్యంగా ఫిర్యాదులు చేసేందుకు ముందుకు రావాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు లోబడి వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం వల్ల బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ముస్లిం చిన్నారులకు ఉచిత ఖత్నాలు

చిల్లకూరు : గూడూరు నియోజకవర్గంలోని 50 మంది ముస్లిం చిన్నారులకు బుధవారం చింతవరంలో ఉచితంగా ఖత్నాలు చేశారు. నియోజకవర్గ మసీదు ముతవల్లిల అసోసియేషన్ అధ్యక్షుడు మొబీన్‌బాషా మాట్లాడుతూ ఖురాన్ ప్రకారం ప్రతి ముస్లిం బాలుడు సున్నీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పేదలు చేసుకోవాలంటే ఖర్చుతో కూడకున్నదని, కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు ఏడాదికి ఒక సారి ఉచితంగా ఖత్నా చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలోనే చిల్లకూరు, గూడూరు, కోట, వాకాడు చిట్టమూరు మండలాలకు చెందిన 50 మందికి ఖత్నా చేయించినట్టు పేర్కొన్నారు. సభ్యులు ఎండీ రహీం, ఎండీ జిలానీ బాషా, మోమిడి జిలానీ బాషా, పీ మహబూబ్ బాషా, అమీర్‌బాషా పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు..
జనం చెవిలో పూలు



తడ: అండగుండాలలో ప్రచార వాహనంపై మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య



సూళ్లూరుపేట: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

- జగనన్న వస్తే పథకాలు ఇంటికే వస్తాయి
- అందుకే ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం
- ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

ఓటరూ... కాస్త ఆలోచించు! | జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టిన చంద్రబాబు, ఇప్పుడు దానికి మించిన హామీలు గుప్పించాడు.. నిజంగా నెరవేర్చడానికేనా?

సూళ్లూరుపేట రూరల్ : చంద్రబాబు నెరవేరని హామీలన్నీ గుప్పించి, జనం చెవిలో పూలు పెడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఎద్దేవా చేశారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన మండలంలోని మన్నేముత్తేరి, ఎడబాళెం, కోటపోలూరు, ఆబాక సామంత మల్లాం పంచాయతీలో ముమ్మరంగా ప్రచారం చేశారు. కిలివేటి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టిన చంద్రబాబు, ఇప్పుడు అంతకు మించిన హామీలు గుప్పించి, జనం చెవిలో పూలు పెడుతున్నాడంటూ విమర్శించారు. జగనన్నతోనే పేదల కలలన్నీ సాకారం అవుతాయని తెలిపారు. మాట ఇస్తే ఎంత కష్టం వచ్చినా వెనక్కి తగ్గని జగనమోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఫ్యాను గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమ పథకాలు ఇల్లు వెతుక్కుంటూ వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం కోసం చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేనన్ని పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమాన్ని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కోటపోలూరు, సామంత మల్లాం ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెట్టి వేణు, అల్లూరు రమేష్‌రెడ్డి, బాబురెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మూడో రోజు కిలివేటి ఎన్నికల ప్రచారం

తడ: మండలంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మూడో రోజు ముమ్మరంగా ప్రచారం చేశారు. అండగుండాల, చేనిగుంట పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. మూడో రోజు సైతం నాయకులు, అభిమానులు మండుటెండను ఏ మాత్రం లెక్క చెయ్యకుండా అదే జోరు, అదే హుషారు కొనసాగిస్తూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గడప గడపలో కిలివేటికి ఘన స్వాగతం పలికారు. చేనిగుంటలో సీనియర్ టీడీపీ నాయకుడు కామిరెడ్డి యుగంధర్‌రెడ్డి, కామిరెడ్డి బాబురెడ్డి మద్దతుగా నిలవడం చేనిగుంట పంచాయతీతోపాటు దాని సమీపంలోని అండగుండాల, గ్రద్దగుంట పంచాయతీల్లోనూ జోష్ నింపింది. చేనిగుంటలో మహిళలు తాగునీటి సమస్య గురించి ఎమ్మెల్యేకి తెలిపారు. తాగునీరు, మురుగు కాలువల నిర్మాణం కోసం లక్షల నిధులు కేటాయించినా స్థానిక సర్పంచ్ దాన్ని ముందుకు తీసుకు వెళ్లకపోవడంతో సమస్య అలాగే ఉండిపోయిందని దీనిపై ఎన్నికలు ముగిసిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కే ఆర్ముగం, కే రఘురెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, ఎం వెంకటకృష్ణారెడ్డి, ఆర్‌కే సుందర్‌రెడ్డి, కే చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, రవిచంద్ర, చంద్ర, నత్తం శ్రీనివాసులు, శ్రీధర్, చెంచురెడ్డి, వేణురెడ్డి, టీ రవిరెడ్డి, ఎం మునీష్‌రెడ్డి, వాసుమొదలియార్, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, తిరుమలైరెడ్డి, కే గిరిరెడ్డి, చిన్నప్పన్, శ్రీధర్, చెంచురెడ్డి, చిల్లకూరు మునిరత్నం రెడ్డి, నందారెడ్డి, శశికుమార్, దొరరెడ్డి, శివకుమార్, నరేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, మురళి, గురుస్వామి, అఫ్రిది, రమేష్‌రెడ్డి, మహేశ్వర్, సుబ్బారావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల అభివృద్ధి

నాయుడుపేటటౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేసుకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు అన్ని వర్గాల వారు మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని పుదూరు గ్రామ పంచాయతీలో బుధవారం సాయంత్రం సుబ్రహ్మణ్యం రెడ్డితో పాటు అక్కడి వైఎస్సార్ సీపీ నాయకులు గోనుపల్లి గురుమూర్తి, ఓసురు అల్లెయ్య, ఆకుతోట సుబ్బారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మల్లావు సుమతి, ఎంపీటీసీ సభ్యురాలు కంచి నరసమ్మతో కలసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టీడీపీ నేతల ఇళ్లకు సైతం వెళ్లి తమ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని కోరడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ యువత మామిడయ్య, గోనుపల్లి హరీష్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి

ఓజిలి: మండలంలోని కొత్తచెరువు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యకు సర్పంచ్ మహీంద్రరెడ్డి బుధవారం ప్రచారం చేశారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేయాలి

దొరవారిసత్రం: జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకే వేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఓటర్లను కోరారు. నెల్లూరుపల్లి, నేలపట్టు, మైలాంగం, కొత్తపల్లి, వడ్డికంద్రిగ గ్రామాల్లో బుధవారం స్థానిక మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసీ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పురుషోత్తం, నాయకులు రమణారెడ్డి, మునస్వామి నాయుడు, సురేష్‌రెడ్డి, రామచంద్రనాయుడు, మనోజ్, గోపిరెడ్డి, అంకయ్య, ప్రసాద్‌నాయుడు, బాబురెడ్డి, రాజగోపాల్, నాగూరయ్య, బాలరాజు, మౌళి, సుబాన్, ప్రసాద్‌నాయుడుతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.







నాయుడుపేట: పుదూరులో ప్రచారం చేస్తున్న సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు. డీవీ సత్రం: కొత్తపల్లి ఎస్సీ కాలనీలో ఓటడుగుతున్న దువ్వూరు, నాయకులు, ఓజిలి: కొత్తచెరువులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మహీంద్రరెడ్డి

నియోజకవర్గంలో వేడెక్కిన రాజకీయం

- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి
- టీడీపీ అభ్యర్థికి దక్కని కూటమి పార్టీలు, స్థానిక నాయకుల మద్దతు





వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సంజీవయ్యపై పూలవర్షం, మినమనముడిలో టీడీపీ అభ్యర్థి విజయశ్రీ ప్రచారం

సూళ్లూరుపేట: నియోజకవర్గంలో ప్రధానపార్టీలకు చెందిన అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో రాజకీయం మరింత వేడెక్కింది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య మూడో సారి టిక్కెట్ దక్కించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మంచి జోష్‌లో ఉన్నారు. టీడీపీకి సంబంధించి పలు నాటకీయ పరిణామాల నేపథ్యంలో టికెట్టు తెచ్చుకున్న నెలవల విజయశ్రీకి సొంతపార్టీ నుంచి అసమ్మతి సెగ పెరిగిపోయింది. పార్టీలో అంతర్గతంగా నెలవల సుబ్రమణ్యంపై అసమ్మతితో ఎట్టి పరిస్థితుల్లో విజయశ్రీకి టికెట్టు రానీయకుండా చేయాలని చివరిదాకా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈసారి నియోజకవర్గం నుంచి పలువురు టీడీపీ టికెట్‌కోసం దరఖాస్తు చేసుకోగా పనబాక కృష్ణయ్య, పరసా వెంకటరత్నయ్య లేకపోతే ఆయన అల్లుడు సతీష్‌చంద్ర, శ్రీపతిబాబు, డాక్టర్ సందీప్, నెలవల సుబ్రమణ్యం పేర్లు బాగా వినిపించినా అనూహ్యంగా నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీ పేరు ఐవీఆర్ సర్వే ద్వారా ఖరారు చేశారు. దీంతో పార్టీని నడిపిస్తున్న నియోజకవర్గ నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. అందులో భాగంగానే వేనాటి రామచంద్రారెడ్డి పార్టీ వీడి వైఎస్సార్‌సీపీలోకి వెళ్లిపోయారు. వేనాటి సతీష్‌రెడ్డి, నాయుడుపేటలో శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి ఆ పార్టీలోనే వున్నప్పటికీ చాలా వరకు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు.

గెలుపు కష్టమే

సూళ్లూరుపేట నియోజకవర్గంలో మహిళకు టికెట్టు కేటాయించడం గతంలో ఎప్పుడూ కలిసిరాలేదన్న చర్చ ప్రచారంలో ఉంది. కాంగ్రెస్‌పార్టీ మంచి ఊపులో వున్నపుడే ఒక్కసారి మైలారి లక్ష్మీకాంతమ్మ, మరొక్కమారు విన్నమాల సరస్వతికి ఆ పార్టీ టికెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో దింపినా వారిద్దరూ గెలవలేదు. 2009లో ప్రజారాజ్యం పార్టీ వారు గరిక ఈశ్వరమ్మకు టికెట్టిచ్చారు. ఆమె కూడా విజయం అంచుల దాకా వెళ్లలేకపోయింది. అంటే ఈ నియోజకవర్గం మహిళలకు అచ్చి రాలేదేమో అన్న సెంటిమెంట్ రాజకీయాల్లో వినిపిస్తోంది. ఈ కారణాల నేపథ్యంలో విజయశ్రీకి గెలుపు కష్టతరమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతోపాటు నెలవల విజయశ్రీకి రాజకీయ అనుభవం ఏమాత్రం లేకపోవడం, సభలు, సమావేశాల్లో ఎవరి పేరు ముందు చెప్పాలో ఎవరి పేరు వెనుక చెప్పాలో తెలియని తికమక పరిస్థితుల్లో వుండడంతో ఆ పార్టీ ప్రచారంలో వెనుకంజలో పడిపోయింది.

జనంతో మమేకం

మరోవైపు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రతి గామంలో జనంతో మమేకమవుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరికివారు ప్రచారాన్ని ఎక్కడికక్కడ జోరుగా కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లును ఇంటింటికీ వెళ్లి కలుస్తున్నారు. ఎమ్మెల్యే మండలాల వారీగా సుడిగాలి పర్యటన చేస్తూ అన్ని పంచాయతీల్లో ప్రచారం కొనసాగిస్తున్నారు. నాయకులు కూడా కలిసికట్టుగా వుండి పార్టీ విజయం కోసం పని చేస్తున్నారు. గత ఎన్నికల్లో 62 వేలు వచ్చిన మెజారిటీని మరింత రెట్టింపు చేసేందుకు పార్టీ శ్రేణులు అంతా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో సంజీవయ్య గెలుపు గ్యారంటీ అనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన కూటమి



పుదూరులో వైఎస్సార్ సీపీ నాయకులతో మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి

నాయుడుపేటటౌన్ : ఎన్నికల సమయంలో మరోసారి మోసపూరిత హామీలు ఇస్తున్న టీడీపీ కూటమి ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి తెలిపారు. ఆయన తిరుపతి నుంచి చిట్టమూరు మండలంలో ప్రచారానికి వెళుతూ, బుధవారం సాయంత్రం మార్గమధ్యలో పార్టీ నాయకులను కలిశారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడుగా సీఎం జగనన్న పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని గుర్తుచేశారు. టీడీపీ మాయా మేనిఫెస్టోను నమ్మి మరోసారి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. వారి కుట్రలు, కుతంత్రాలకు ఈసారి ప్రజలు ముగింపు పలకడం ఖాయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గోనుపల్లి గురుమూర్తి, ఆకుతోట సుబ్బారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్లు, పుదూరు గ్రామ సర్పంచ్ మల్లావు సుమతి, ఎంపీటీసీ కంచి నరసమ్మ పాల్గొన్నారు.

సంజీవయ్యను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



చెంబేడు గ్రామంలో ప్రచారం చేస్తున్న పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం

పెళ్లకూరు: నియోజకవర్గంలోని ఓటర్లందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పార్టీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం పిలుపునిచ్చారు. చెంబేడు గ్రామంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, వైస్ ఎంపీపీ రాఘవరెడ్డి, నాయకులు మునిరాజా, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

సెలవులొచ్చేశాయి.. ఆటల్లో చిన్నారులు



కట్టువాపల్లి గ్రామంలో క్రికెట్ ఆడుతున్న యువత

దొరవారిసత్రం : అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో, మండల పరిధిలో ఏ గ్రామంలో చూసినా విద్యార్థులు, చిన్నారులు ఆటల్లో మునిగి తేలుతున్నారు. బయట ప్రాంతాల్లో చదువుకోసం వెళ్లిన విద్యార్థులు సైతం గ్రామాలకు చేరుకున్నారు. గ్రామాల్లోని రచ్చ బండ్ల వద్ద, చెట్ల కింద పలురకాల ఆటలు ఆడుతూ సరదాగా గడిపేస్తున్నారు. వడ్డికంద్రిగ, కొత్తపల్లి, మానేరి, సూరపు అగ్రహారం, వేణుంబాకం, ఏకొల్లు, కారికాడు, మీజూరు, శ్రీధనమల్లి తదితర గ్రామాల్లోని పిల్లలందరూ ఒక్క చోటకు చేరుకోవడంతో ఏ వీధిలో చూసినా, ఏ చెట్టు కిందకు వెళ్లినా, ఆట పాటలతో కబుర్లు చెప్పుకుంటూ కనిపిస్తున్నారు. కోడీబిల్లా, టైరుబండి ఆట, క్యారంబోర్డు తదితర ఆటల్లో మునిగితేలుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో యువకులు అయితే పంట పొలాల్లో ఎండను సైతం లెక్క చెయ్యకుండా క్రికెట్, వాలీబాల్ ఆడుతూ సెలవు రోజులు సరదాగా గడిపేస్తున్నారు.





వడ్డికంద్రిగ గ్రామంలో కోడీ బిల్లా ఆడుతున్న చిన్నారులు



మినమనముడి గ్రామంలోని ఓ వీధిలో ఆడుతున్న పిల్లలతో పెద్దలు